ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 19.02.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలో జరుగుతున్న AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పలు దేశ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు.

2. పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రజలను కోరారు.

3. గిరిజన ప్రాంతాల్లో వ్యాపించే వ్యాధుల నిర్మూలన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని - గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం అన్నారు.

4. జాతీయ మానవ హక్కుల కమిషన్ పేరును దుర్వినియోగం చేసి, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న ఎన్జీఓలను గుర్తించాలని - రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, పోలీస్ డైరెక్టర్ జనరల్స్ లకు **NHRC** ఆదేశాలు జారీ చేసింది.

---------------------------

**REV. PM-BILATERAL MEETINGS**

న్యూఢిల్లీలో జరుగుతున్న AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పలు దేశ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు.

ఈ సమావేశంలో నాయకులు ద్వైపాక్షిక సహకారం గురించి చర్చించారని, వివిధ రంగాలలో సాధించిన పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్-

యుఎఇ చారిత్రక సంబంధాలను గుర్తుచేసుకుంటూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో సహకారాన్ని పెంచుకునే మార్గాలను కూడా వారు చర్చించారు.

మోదీ నెదర్లాండ్స్ ప్రధానమంత్రి డిక్ స్కూఫ్‌తో కూడా ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఆర్థిక, సామాజిక పరివర్తనకు వీలు కల్పించే సాధనంగా AIని ఉపయోగించుకోవడంపై ఇద్దరు నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు. సాంకేతికత, ఆవిష్కరణలలో భారత్-నెదర్లాండ్స్ సహకారాన్ని బలోపేతం చేయడానికి, ఆర్థిక భాగస్వామ్యంలో కొత్త అవకాశాలను ఉపయోగించుకోవడానికి, ఉగ్రవాదంపై ఉమ్మడి పోరాటాన్ని బలోపేతం చేయడానికి కూడా వారు కట్టుబడి ఉన్నట్లు అంగీకరించారు.

**NSD**

----------------------------

**REV. PM-AI IMPACT SUMMIT**

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతోన్న ఇండియా AI ఇంపాక్ట్ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ... భారత్ కొత్త సాంకేతికతను అభివృద్ధి చేయడమే కాకుండా, దానిని వేగంగా అందిపుచ్చుకుంటుందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద 'టెక్ పూల్'కు భారత్ కేంద్రంగా వెల్లడించారు. మానవ చరిత్రలో కృత్రిమ మేధ ఒక పరివర్తనాత్మక అధ్యాయమని, ఇది మానవ సామర్థ్యాలను అనేక రెట్లు పెంచుతుందన్నారు. AIని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా మోదీ పిలుపునిచ్చారు.

**S/B – PM MODI**

**NSD**

----------------------------

**CEOs-AI IMPACT SUMMIT**

ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన - ఇండియా AI ఇంపాక్ట్ సమ్మిట్ 2026 కు - భారీ టెక్నాలజీ కంపెనీల CEOలు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మాట్లాడుతూ... AIని భవిష్యత్ ఆధారిత మౌలిక సదుపాయంగా అభివర్ణించారు

**S/B- N. CHANDRASEKARAN**

గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ... AI అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని, అందరూ దానిని ధైర్యంగా, బాధ్యతాయుతంగా కొనసాగించాలని అన్నారు.

**S/B- SUNDAR PICHAI**

**NSD**

---------------------------

**SHIVRAJ- TREE PLANTATION**

పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రజలను కోరారు. ఈ రోజు న్యూఢిల్లీలో ప్రత్యేకమైన చెట్ల పెంపకం ప్రతిజ్ఞకు ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ... మొక్కలు నాటడం - పర్యావరణాన్ని కాపాడటానికి అత్యంత శక్తివంతమైన ఒక మార్గమని అన్నారు. మొక్కల పెంపకం ప్రచారంతో పెద్ద సంఖ్యలో ప్రజలను అనుసంధానించడానికి, ఒక ప్రజా ఉద్యమంగా మార్చడానికి ఒక ప్రత్యేక వేదికను రూపొందించాలని చెప్పారు.

**BYTE- SHIVRAJ SINGH CHOUHAN**

ఈ కార్యక్రమానికి మద్దతుగా ట్రీ బ్యాంకులను ఏర్పాటు చేయాలని మంత్రి ప్రతిపాదించారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ కోసం ఈ బ్యాంకుల ద్వారా సరైన ఏర్పాట్లతో మొక్కలను అందుబాటులో ఉంచుతామని చెప్పారు. 2021లో ఇదే రోజున – శివరాజ్ సింగ్ చౌహాన్ హరిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**NSD**

---------------------------

**JUAL ORAM - NCST**

గిరిజన ప్రాంతాల్లో వ్యాపించే వ్యాధుల నిర్మూలన చర్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని - గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ 23వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగిస్తూ ఓరం... గిరిజన సమాజ హక్కుల పరిరక్షణ కోసం కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తోందని అన్నారు. భూ వివాదాల వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా గిరిజన ప్రజలకు కమిషన్ నిరంతరం సహాయం చేస్తోందని చెప్పారు. కమిషన్‌కు అవసరమైన అన్ని సహాయాలను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కూడా మంత్రి పునరుద్ఘాటించారు.

**S/B-Jual Oram**

ఈ కార్యక్రమానికి గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయికే, షెడ్యూల్డ్ తెగల జాతీయ కమిషన్ చైర్‌పర్సన్ - అంతర్ సింగ్ ఆర్య హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గాదాస్ మాట్లాడుతూ... గిరిజన ప్రజలపై అణచివేత కేసులను తగ్గించడంలో కమిషన్ దోహదపడిందని అన్నారు.

**NSD**

----------------------------

**NHRC- NOTICE**

జాతీయ మానవ హక్కుల కమిషన్ పేరును దుర్వినియోగం చేసి, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న ఎన్జీఓలను గుర్తించాలని - రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, పోలీస్ డైరెక్టర్ జనరల్స్ లకు **NHRC** ఆదేశాలు జారీ చేసింది. కొన్ని ఎన్జీఓలు కమిషన్ ను తప్పుదారి పట్టించే విధంగా వ్యవరిస్తున్నట్లు **NHRC** గుర్తించింది. ఇటువంటి చర్యల వల్ల కమిషన పై ప్రజల విశ్వాసం సన్నగిల్లతుందని, నిధుల దుర్వినియోగం జరిగే అవకాశం ఉందని పేర్కొంది.

నిబంధనలను ఉల్లంఘించి పొందిన రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో సహ రెండు వారాల్లోపు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషన్ - సంబంధిత అధికారులను కోరింది. తీసుకున్న

చర్యలకు సంబంధించి రెండు వారాల్లోపు నివేదికలు కూడా సమర్పించాలని అధికారులను **NHRC** ఆదేశించింది.

**NSD**

**---------------------------**

**BS EP-I 19-02-2026**
**REV. PM-BILATERAL MEETINGS**

Prime Minister Narendra Modi today held a bilateral meeting with Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan, on the sidelines of the ongoing India AI Impact Summit 2026 in New Delhi.

External Affairs Ministry said during the meeting, both leaders discussed bilateral cooperation and expressed satisfaction at the progress achieved in various fields. Recalling the historical ties that underpin India-UAE ties, they also discussed ways to enhance cooperation in Artficial Intelligence.

Prime Minister Modi also held bilateral meeting with Netharlands Prime Minister Dick Schoof on the sidelines of the summit. **During their meeting, both leaders exchanged views for harnessing AI as an enabler for economic and social transformation. Noting the conclusion of India-EU FTA negotiations, they reiterated their commitment to work for its early implementation. Further, they agreed to strengthen India-Netherlands cooperation in technology and innovation, leveraging new opportunities in economic partnership. They also committed to strengthen global fight against terrorism.**

**Mr Modi also met the President of Switzerland Guy Parmelin on the sidelines of the India AI Impact Summit 2026. The Prime Minister also held bilateral meeting with his counterpart from Hellenic Republic, Kyriakos Mitsotakis.**

**PRIYA/1656 HRS**